www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 15 ఏప్రిల్ 2023

5

తూర్పుగోదావరి



సెల్ టవర్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దు

ప్రజాశక్తి - చాగల్లు

సెల్ టవర్‌కు అనుమతులు ఇవ్వరాదని, ఇందిరమ్మ కాలనీలో రోడ్లు నిర్మించాలని, గ్రామాన్ని కొవ్వూరు మున్సిపాలిటీలో కలపొద్దని చాగల్లు గ్రామస్తులు గ్రామ సభలో స్పష్టం చేశారు. శుక్రవారం చాగల్లు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఉప్పులేటి మనక్షాంతి అధ్యక్షతన జరిగిన సభలో పలువురు మాట్లాడారు. వెంకటరమణ థియేటర్ వద్ద సెల్ టవర్‌కు అనుమతి ఇవ్వరాదన్నారు. గ్రామాన్ని కొవ్వూరు మున్సిపాలిటీలో కలపడం వల్ల ప్రజలకు నానా ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. పంచాయతీ కార్యదర్శి ఎల్.రవికుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో కలపడానికి రాతపూర్వకంగా ఇస్తే సభలో తీర్మానం చేసి పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద ప్రారంభ సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్



నిడదవోలులో ర్యాలీలో పాల్గొన్న సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు

బిజెపి ఓటమితోనే దేశానికి రక్ష

సిపిఐ, సిపిఎం ప్రచారభేరి ప్రారంభ సభలో వక్తలు - అంబేద్కర్ విగ్రహం నుంచి అల్లూరి విగ్రహం వరకూ ర్యాలీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

అంబేద్కర్ స్ఫూర్తితో బిజెపి విధానాలను తిప్పికొడదామని, బిజెపి ఓటమితోనే దేశానికి రక్ష అని, దేశ ప్రజలపై బిజెపి సర్జికల్ దాడి చేస్తుందని సిపిఎం, సిపిఐ ప్రచారభేరి ప్రారంభ సభలో వక్తలు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా గోకవరం బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ, సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు టి.అరుణ్, టి.మధు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడారు. దేశంలో బిజెపి పాలన ఆదాని, అంబానీల కోసమే సాగుతుందన్నారు. దేశంలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, ప్రజలపై బిజెపి ప్రభుత్వం సర్జికల్ స్ట్రైక్ చేస్తున్నదన్నారు. మోడీ అధికారంలోకొచ్చి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిపోతాయని చెప్పి, జిఎస్‌టి, నోట్ల రద్దుతో 100 కోట్ల ప్రజల ధరలు నిత్యావసరాల ధరలు పెంచారని విమర్శించారు. బిజెపిది అరాచక పాలన అన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి మెజార్టీ మతం ఓట్లతో అధికారం పొందే విధానాలను అనుసరిస్తున్నారన్నారు. దేశానికి మిషా (మోడీ అమిత్‌షా) ప్రమాదకరమన్నారు. వీరిరువూరే దేశాన్ని దివాలా తీయిస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా దేశ ప్రజలు నిర్మించుకున్న వ్యవస్థలను, సంస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన సిబిఐ, ఈడి, పోలీస్ వంటి స్వతంత్ర సంస్థలను సైతం అధీనంలోకి తీసుకుని ప్రశ్నించేవారిపైన, ప్రజాస్వామ్యవాదులపైన, దాడులకు పూనుకుంటుందన్నారు. మోడీ ప్రభుత్వ దాడి నుంచి ప్రజలను కాపాడేందుకు సిపిఎం, సిపిఐ పార్టీలు ఏప్రిల్ 14 నుండి 30 వరకు ప్రచార భేరి కార్యక్రమం నిర్వహిస్తున్నాయన్నారు. వీటిని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి గణేష్ చౌక్ అల్లూరి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు బి.పవన్, వి.కొండలరావు,



ప్రచార భేరిలో భాగంగా ర్యాలీగా వెళ్తున్న నాయకులు

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.రాజులోవ, పి.తులసి, కెఎస్‌వి.రామచంద్రరావు, ఎన్.రాజా, నాయకులు కె.రామకృష్ణ, బి.పూర్ణిమరాజు, పి.రామకృష్ణ, టి.సావిత్రి, ఎస్ఎస్.మూర్తి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.రాంబాబు, ఎడ్ల లక్ష్మి, సేపే రమణమ్మ, నాయకులు నల్లా రామారావు, రామకృష్ణ, భద్రరావు పాల్గొన్నారు.

నిడదవోలు: గణేష్ చౌక్ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్, గాంధీబొమ్మ, మెయిన్ రోడ్, రైల్వే స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం బస్టాండ్ మీదుగా జిఎం చర్చ్ రోడ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు మాట్లాడారు. బిజెపి అరాచకపాలన అంతం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి మరలా అధికారంలోకి రావాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా కార్పొరేట్ అదానీలకు దేశ సంపదను దారాదత్తం చేస్తుందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణను టిడిపి, వైసిపి, జనసేనలు అడ్డుకోవట్లేదన్నారు. ఈ కార్యక్రమంలో డానియేల్, యర్రా శ్రీనివాస్, గంటి కృష్ణ, గండి శ్రీనివాసరావు, రసూల్ ఖాన్, ఉస్మాన్, రాఘవ పాల్గొన్నారు.

కరోనా కలకలం

- క్రమంగా పెరుగుతున్న పాజిటివ్ కేసులు
- అప్రమత్తమైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి


జిల్లా ప్రజల్లో మళ్లీ కరోనా కలవరం మొదలైంది. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కరోనా కేసులు పెరుగుతున్న విషయం విదితమే. జిల్లాలోనూ ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ గణాం కాల ప్రకారం శుక్రవారం నాటికి 8 పాజిటివ్ కేసులు ఉన్నాయి. ఇద్దరికి నెగిటివ్ రావటంతో మిగిలిన ఆరు గురిని హోమ్ ఐసోలేషన్లో ఉంచి వైద్య సేవలందిస్తున్నారు. ఈ నేపథ్యంలో నాలుగో వేవ్ కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. ఈ క్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ఐదో దశ వైరస్ వ్యాప్తికి తావు లేకుండా ముందే పటిష్ట ర్యలు తీసు కోవడం ప్రారంభించింది. డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందిని అప్రమత్తం చేసింది. కరోనా వ్యాప్తి జరగకుండా తీసుకో వాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై ప్రణాళికను సిద్ధం చేసింది. గతంలో మూడు దశల్లో వ్యాపించిన కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు తీసుకున్న సందర్భంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ మహమ్మారిని నిలవరించేందుకు పక్కాప్రణాళిక సిద్ధం చేయలని చర్యలపై దృష్టి సారించింది. ఆ మేరకు యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోంది.

అప్రమత్తమైన వైద్య ఆరోగ్య శాఖ

కోవిడ్ నియంత్రణలో భాగంగా జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ఆక్సిజన్ నిల్వ లు పడకల నిర్వహణ వివరాలు సేకరించి పెట్టుకున్నారు. ప్రభుత్వానికి నివేదిక పంపించారు. అదే విధంగా ర్యాపిడ్, ఆర్‌టిపిసిఆర్ పరీక్ష కిట్లు అందుబాటులోకి తెచ్చారు. అనుమానితులను గుర్తించి ప్రతి రోజూ 200 టెస్టులు నిర్వహించేలా చర్యలు చేపట్టారు. అదే విధంగా గతంలో 15-17 సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ ప్రక్రియ నూరు శాతం పూర్తి చేశారు. 18 ఏళ్ల పైబడిన వారికి 2 డోసులు పూర్తి చేశారు. 12 నుంచి 14 ఏళ్లలోపు వారికి మొదటి డోసు నూరుశాతం, రెండో డోసు 90 శాతం ఇచ్చారు. ఒకవేళ జిల్లాలో కరోనా కేసుల సంఖ్య పెరిగితే ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కార్యాచరణ రూపొందించుకుని సిద్ధంగా ఉన్నారు.

మూడు దశల్లో 1029 మృతి

తొలి రెండు దశల్లో జిల్లాలో పెద్ద ఎత్తున కేసులు నమోదయ్యాయి. మొదటి, రెండో దశలో 3 లక్షలకుపైగా



కరోనా బారిన పడ్డారు. అధికారుల గణాంకాల ప్రకారం 1029 మంది మృతి చెందారు. క్షేత్ర స్థాయిలో ఈ సంఖ్యకు 10 రెట్లు అదనంగా మృత్యువాత పడినట్లు తెలుస్తోంది. మొదటి రెండు దశల అను భవంతో మూడో దశలో పలీక్షల సంఖ్యను పెంచడం, విస్తృతంగా వ్యాక్సినేషన్ జరపడం, ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించడం ద్వారా కరోనా లక్షణాలు కలిగిన వారిని ప్రాథమిక దశలోనే గుర్తించడం, వీలైనంత వరకు వారు ఐసోలేషన్లో ఉండేట్లు చేయడం వంటి చర్యలను తీసుకోవడం ద్వారా కరోనాను కట్టడి చేశారు. దీంతో మూడవ దశ నాటికి కరోనా వ్యాప్తి గణనీయంగా తగ్గింది. అయితే ఇప్పటికీ వైద్యాధికారులు కరో నా నియంత్రణకు చర్యలు కొనసాగిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో కేసులు నమోదు అవుతున్నా ప్రస్తుత 0 అయితే జిల్లాలో ఒక్క కరోనా పాజిటివ్ కేసు లేదు. మొదటి రెండు దశల్లో జిల్లాలో కరోనా వల్ల ప్రాణ నష్టం కాస్త ఎక్కువగా ఉన్నా మూడవ దశలో ప్రాణనష్టం అంతగా లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తం

ప్రతి పిహెచ్‌సి, సచివాలయాల పరిధిలో కరోనా టెస్టుల కోసం కిట్లు అందుబాటులో ఉంచాం. ప్రతి రోజూ 200 టెస్టులు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించాం. జిల్లాలో ప్రస్తుతం ఆరు యాక్టివ్ కేసులు మాత్రమే ఉన్నాయి. వారికి వైద్య సేవలు అందిస్తున్నాం. జిజిహెచ్‌లో ఐసోలేషన్ వార్డు అందుబాటులో ఉంచాం. జనసమూహం కలిగిన ప్రాంతాల్లో ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలి. చేతులు ఎప్పటికప్పుడు శానిటైజర్‌తో శుభ్రం చేసుకోవాలి. కోవిడ్ నిబంధనలు పాటించాలి.

- డాక్టర్ వెంకటేశ్వరరావు, డిఎంహెచ్‌ఒ తూర్పుగోదావరి జిల్లా



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఎల్ఎ తలారి

ఘనంగా కూసం పుట్టినరోజు

ప్రజాశక్తి - గోపాలపురం

సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్‌రెడ్డి పుట్టిన రోజుల గోపాలపురంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎంఎల్ఎ తలారి వెంకట్రావు పాల్గొని రామ్మోహన్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దుస్సాలు వాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేయించారు. పలువురు నాయకులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

16న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యుత్ పనుల నిమిత్తం ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేయనున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్.శామ్యూల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11కెవి ఆంధ్రభూమి ఫీడర్, 11కెవి హార్లిక్స్ ఫ్యాక్టరీ ఫీడర్ పరిధిలో ఆరోజు ఉదయం 7 గంటల నుంచి 2 గంటల వరకూ విద్యుత సరఫరాను నిలిపేస్తామన్నారు. ఇండస్ట్రియల్ ఏరియా, నేషనల్ హైవే, హార్లిక్స్ ఫ్యాక్టరీ, హనుమాన్ ఐస్ ఫ్యాక్టరీ, బాబా టైల్స్, ఎన్‌హెచ్ రోడ్డు పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నారండ. 33కెవి లైన్ న్యూ హార్లిక్స్ లైన్ టవర్ ఎరెక్షన్, స్ట్రింగింగ్ పనుల నిమిత్తము విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్టు తెలిపారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బైకు ర్యాలీలు, సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. అన్నదానాలు చేశారు.

రాజమహేంద్రవరంలోని గోకవరం బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు జయకర్, ఎ.షరీఫ్ మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇవిఎస్ఆర్.ప్రసాద్, శ్రీమణి, రవిబాబు, రమేష్, డివివిఎస్ఎన్.మూర్తి, చిలుకూరి శ్రీనివాసరావు, సాకా అనిత పాల్గొన్నారు. కోటగుమ్మం వద్ద గల జిల్లా విద్యాశాఖ కార్యాలంయలో సూపరింటెండెంట్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. డిఐ బి.దిలీప్‌కుమార్, సూపరింటెండెంట్లు నాగేశ్వరరావు, రాజకుమారి పాల్గొన్నారు. గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ భరత్, కమిషనర్ దినేష్‌కుమార్, డిఆర్ఓ నరసింహులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.నరసింహులు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జి.జనార్ధనరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కెఎస్.జ్యోతి, ఎస్సి, ఎస్టి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్.పి సిహెచ్ సుధీర్‌కుమార్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పిలు ఎం.రజని,



కొవ్వూరులో నివాళులర్పిస్తున్న మంత్రి తానేటి వనిత

సిహెచ్.పాపారావు, జి.వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి డి.రామవర్మ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ కె.ఆంజనేయులు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి జరిగింది. వక్తలు డాక్టర్ బి.మల్లికార్జున, పోతు రాజు బాబి మాట్లాడారు. శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాలలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. నిర్వాహకులను కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్.కృష్ణ అభినందించారు. **నిడదవోలులో** కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో-కన్వీనర్ చెట్టే రామకృష్ణ, ప్రగతి శీల కార్మిక సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్, చిలికోటి డోనాల్డ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. **కొవ్వూరు రూరల్‌లో** నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో హోం మంత్రి తానేటి వనిత పాల్గొన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొవ్వూరు పట్టణంలోని ఒకటో వార్డు, నాలుగో వార్డు, బస్టాండ్ సెంటర్, 14వ వార్డు, బ్రిడ్జిపేటలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొవ్వూరు ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు పాల్గొని మాట్లాడారు. అంబేద్కర రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి, దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించేలా కేంద్ర ప్రభుత్వ పాలన ఉందని విమర్శించారు. బిజెపిని ఐక్యంగా తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీరా రవి, దగ్గు రాధాకష్ణ, పి.చిన్నబాబు, ఎం.శ్రీనివాస్ యూనిటీ అండ్ స్ట్రెంత్ అసోసియేషన్ సభ్యులు శాఖ పుల్లారావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు పెనుమాక జయరాజు పాల్గొన్నారు. **కడియం** మండలంలో అన్నిచోట్లా అంబేద్కర్ జయంతి జరిగింది. మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసారు. యువజన సంఘాల సభ్యులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వై.స్టాలిన్, గిరజాల బాబు, నక్కా వెంకటరత్నరాజు, ఈలి గోపాలం, తాడాల చక్రవర్తి, దొంతంశెట్టి భద్రయ్య పాల్గొన్నారు. **ధవళేశ్వరం**లోని ఎంప్లాయిస్ కాలనీలో గూటం రాజు, నంబూరి రవి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వద్ధులకు చీరలు, స్వీట్లు పంచారు. **పెరవలి** మండలం కొత్తపల్లి అగ్రహారంలో సచివాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. సర్పంచ్ బండారు వెంకటరమణ సాయిబాబా, మాజీ సర్పంచ్‌లు మారిశెట్టి పోతురాజు, ఏలూరు గంగరాజు, ఎంపిటిసి మాజీ సభ్యులు అబ్బిశెట్టి సత్తిరాజు, కేత నాగేశ్వరరావు, టిడిపి నాయకులు పంపన దానయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు. తాహశీల్దార్ కార్యాలంయలో టి.రాజేశ్వరి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి



రాజమహేంద్రవరంలో నివాళులర్పిస్తున్న సిపిఐ, సిపిఎం నాయకులు మధు, అరుణ్

కె.సీతారాం ప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎం.సూర్యభగవాన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే బిఎస్‌పి నాయకులు గుమ్మపు చిత్ర సేన్, చల్లాబత్తుల సత్యనారాయణ, వెన్నపు సుధాకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అజ్జరంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పెచ్చేటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో, కానూరులో సర్పంచ్ భావన మధు పూర్ణచంద్, జడ్‌పిటిసి కొమ్మిశెట్టి రామాంజాని ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. **తాళ్లపూడిలో** మండలం పైడిమెట్టలో ఎపిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు దున్నా దుర్గారావు, తహశీల్దార్ కార్యాలయంలో ఎఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు, ప్రక్కిలంకలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో సర్పంచ్ యాళ్ల స్వప్న, వేగేశ్వరపురంలో సర్పంచ్ కెపి.రామారావు, రావూరుపాడు, అన్నదేవరపేట గ్రామాల్లో టిడిపి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. **బిక్కవోలు** మండలం బలభద్రపురం, కొమరిపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ఎ సత్తి సూర్యనారాయణ రెడ్డి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఎంపిపి కొవ్వూరి జ్యోతిర్మయి, జడ్‌పిటిసి రొంగల పద్మావతి సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **గోకవరం** మండలంలో నిర్వహించిన వేడుకల్లో ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మల్లవరం అంబేద్కర్ విగ్రహాన్ని, మల్లవరంలో అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించారు. గోకవరం సంజీవయ్య నగర్ లోని, గోకవరం అరవ పేటలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. **ఉండ్రాజవరంలో** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. పలు గ్రామాల్లో అన్నదానాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్, జడ్‌పిటిసి నందిగం భాస్కరరామయ్య, తదితరులు పాల్గొన్నారు. **గోపాలపురంలో** నిర్వహించిన జయంతిలో ఎంఎల్ఎ తలారి వెంకట్రావు పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పాదయాత్ర రద్దు చేసి ఆన్‌లైన్‌లో మాట్లాడే ఏర్పాట్లు చెయ్..!!!

బయోకెమికల్ ఆటో ఎనలైజర్ ప్రారంభం

ప్రజాశక్తి-కడియం

కడియం ప్రభుత్వాసుపత్రిలో బయో కెమికల్ ఆటో ఎనలైజర్‌ను శుక్రవారం ప్రారంభించారు. తొలుత అంబేద్కర్ జయం తిని ఆసుపత్రి వైద్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఈ ఎనలైజర్ ద్వారా ఏకకాలంలో 50 రక్త నమూనాల ఫలితాలు పొందొచ్చన్నారు. ఈ యంత్రం వల్ల 64 రకాల రక్త పరీక్షలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రక్త పరీక్షల కోసం రోగులు బయటకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు దొడ్డా బుజ్జి, ఎన్.గణేశ్వర్రావు, సిబ్బంది పాల్గొన్నారు.



యంత్రాన్ని పరిశీలిస్తున్న వైద్యులు

అంధ విద్యార్థులకు అన్నదానం

ప్రజాశక్తి - కడియం

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాజమహేంద్రవరంలో జియాన్ అంధుల పాఠశాల విద్యార్థులకు కడియం మండలం మురమండకు చెందిన రాయల్ స్నాక్స్‌ను సమకూర్చారు. తొలుత కేక్ కట్ చేసి పిల్లకు పంచారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సభ్యులకు అంధుల పాఠశాల నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులు

ప్రజాశక్తి-చాగల్లు

కొనుగోలు కేంద్రలు లేక ఇబ్బందులకు గురవుతున్నామని రైతు తాళ్లూరి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కోతలు అయినా నేటికీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో పంట కళ్లాలల్లో, రోడ్లపైనే ఉందన్నారు. ధాన్యాన్ని మిల్లు వద్దకు తరలించేందుకు సంచులు లేక ఇబ్బందులకు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మూడేళ్ల నుంచి పండిన పంట అమ్ముకోలేక నష్టాలబారిన పడ్డామన్నారు. సాగును విడిచిపెట్టలేక అప్పులు చేసి మరీ వ్యవసాయం చేస్తున్నామన్నారు. పంట దళారుల చేతికి వెళ్లిన తరువాత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే ఎవరికి లాభం? అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలు లేక, ఏ మిల్లుకు తరలించాలో తెలీక రైతులందరూ అయోమయంలో ఉన్నారన్నారు. సమయానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించకుండా, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేయడం దారుణమన్నారు.

సైక్లింగ్‌తో మెరుగైన ఆరోగ్యం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఆరోగ్యం కోసం ప్రతి రోజూ సైక్లింగ్ చేయాలని దమ్మెన్ను సర్పంచ్ గురజర్ల వీరవెంకటసత్యనారాయణ తెలిపారు. కలెక్టర్ ఉత్తర్వులు మేరకు ప్రతి నెలా 14న గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్యమేళా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, ఎఎన్ఎం నాగమణి మాట్లాడారు. సైక్లింగ్‌తో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుందన్నారు. బిపి, మధుమేహం, గుండెపోటు, క్యాన్సర్ వంటి వాటికి దూరంగా ఉండొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గెడ్డం రామకృష్ణ, ఆరోగ్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్ పి.రమ్య, ఆశాలు సంతోషి , జ్యోత్స్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ

ఉండ్రాజవరం : దుమ్మెన్నులో డాక్టర్ బిఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఎంపిపి మండల పరిషత్ అధ్యక్షురాలు పాలాటి యల్లారీశ్వరి శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ గురజర్ల వీరవెంకటసత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించడం అదృష్టమన్నారు. దాత, ఎంపిటిసి సభ్యులు గెడ్డం రామకృష్ణ మాట్లాడుతూ విగ్రహాలను గ్రామంలో ప్రతిష్టాపించేందుకు స్థలం కేటాయించిన సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, జడ్‌పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, ఉండ్రాజవరం మండల కో-ఆప్షన్ సభ్యులు షాజహాన్, వైసిపి నాయకులు పాలాటి శరత్‌బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుక్కలకు వింత రోగం

చాగల్లు : మండలంలో వీధి కుక్కలు వింత రోగానికి గురయ్యాయి. గజ్జి తరహా రోగంతో బాధపడుతున్నాయి. ఒకదాని నుంచి ఒక కుక్కకు ఇది సోకుతుందని తెలిపారు. దీంతో వ్యాధులు మిగిలిన పశువులకూ ఎలా సంక్రమిస్తుందో భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

చలివేంద్రం ఏర్పాటు

ధవళేశ్వరం : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గొందేశి శ్రీనివాసులు, బాక్స్ ప్రసాద్ హాజరై ప్రారంభించారు. ఇటీవల ట్రైసైకిల్ ట్వంటీ2క్ష్మీలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన మానుకొండ ప్రవీణ్‌ను ఈ సందర్భంగా సత్కరించి, జ్ఞాపికను అందించారు.

నేరాలు ఘోరాలు

గోదావరిలో ముగ్గురు యువకుల గల్లంతు


కొప్పిశెట్టి సాయిరామ్


పితాని రాజేంద్ర


మట్టపర్తి ఆనంద్

ప్రజాశక్తి-రామచంద్రపురం

గోదావరిలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు శుక్రవారం గల్లంతయ్యారు. ఈ సంఘటన కూళ్ల గ్రామం వద్ద చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. కె.గంగవరం మండలంలోని పామర్రు గ్రామానికి చెందిన కొప్పిశెట్టి సాయిరాం, తన పుట్టినరోజు సందర్భంగా ఐదుగురు స్నేహితులను పిలిచాడు. వీరంతా బిర్యానీలు తీసుకుని గోదావరి గట్టుకు వెళ్లారు. అక్కడ కాసేపు ఉన్న తర్వాత ఎండ తీవ్రత దృష్ట్యా గోదావరిలో ఈతకు దిగారు. యువకులు స్నానం చేసేటప్పుడు గోదావరి పాటు కావడంతో నీరు తక్కువ ఉంది. మరో గంటలో గోదావరిలో నీటి ఉధతి పెరగడంతో ముగ్గురు యువకులు ఆ ఉధతిలో కొట్టుకుపోయారు మిగిలి ముగ్గురు పైకి వచ్చి విషయం తెలపడంతో గ్రామస్తులు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కె.గంగవరం ఎస్ఐ చిరంజీవి కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

గ్రామ కార్యదర్శి ఫిర్యాదుపై కేసు మోదు

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రభుత్వ సిబ్బందిపై దౌర్జన్యం చేసి కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన ఘటనలో పి.వేమవరం గ్రామ కార్యదర్శి బుల్లియ్య కాపు ఫిర్యాదు మేరకు పలువురిపై శుక్రవారం రాత్రి సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇవి. బుధవారం ఉదయం 11 గంటలకు పి.వేమవరం గ్రామం పంచాయతీ కార్యాలయంలో స్పందన పిటిషన్ మీద విచారణ నిర్వహిస్తునాన్రు. ఈ సమయంలో జరిగిన ఘర్షణలో ప్రభుత్వ సిబ్బందిపై దౌర్జన్యం చేసి కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్‌ను ధ్వంసం చేసినట్లు మీడిద విఘ్నేశ్వర నాగబాబు మరి కొంతమందిపై పంచాయతీ కార్యదర్శి కె. బుల్లియ కాపు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. దీనిపై మీద కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఈ విషయమై సర్పంచ్, ఫిర్యాదుదారుల ఫిర్యాదులపై కేసులు నమోదు చేసిన విషయం విదితమే.


మజ్జిగ పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

బొద్దవరంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - కోటనందూరు

బొద్దవరం గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు వేగి అప్పలనాయుడు ఆధ్వర్యంలో గ్రామం ప్రధాన లో శుక్రవారం నాడు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు..సర్పంచ్ వేగి లక్ష్మి, దొడ్డు బాబ్జి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.


కుక్కలను పట్టుకుని వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల నిర్మూలన చర్యల్లో భాగంగా మొదట విడతగా శుక్రవారం స్థానిక కొండయ్య పేటలో మున్సిపాలిటీ, పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వీధి కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్లు వేశారు.కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు, పశు వైద్యాధికారి తుమ్మల శ్రీనివాస్,భవానీ కుమార్,త్రిపాటి,పారిశుద్ధ్య సిబ్బంది,వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.


ఆర్.బి పట్టణంలో మురికి కాలువల దుస్థితి

పూడుకుపోయిన డ్రెయినేజీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయభూపాలపట్నంలో డ్రెయిన్లను పంచాయితీ ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయకపోవడంతో పూడుకు పోయి మురుగునీరు ప్రవహించే దారి లేక దుర్వాసన వెదజల్లుతోందని గ్రామస్తులు సాంబత్తుల విజయ్,వల్లపు రాజు,వడ్లపాటి నవీన్,కొమరపు నాని బాబులు తెలిపారు. పంచాయతీ సిబ్బంది గ్రామంలో మురికి కాలువల పరిశుభ్రత పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని మురికి కాలువలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయించాలని పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

యానాం వార్తలు


సిఐటియు ఆధ్వర్యంలో ఎంఎలఎ అశోక్, కార్మిక సంఘాలు, యూనియన్ సభ్యుల నివాళి

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం యానాంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్, అంబేద్కర్ విజ్ఞానభవన్‌లో అంబేద్కర్ విగ్రహాలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునుస్వామి, ఎస్‌పి రఘునాయగం పూలమాలలు వేసి నివాళులు అర్పించి, బారీ కేకు కట్ చేశారు. అంబేద్కర్ ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ సంఘం, రాజ్యాంగ పరిరక్షణవేదిక సంఘాల నాయకులు, ప్రతిని ధులు, ఇతరర పార్టీల నాయకులు, అంబేద్కర్ యువజన, మహిళాసంఘాల ప్రతినిధులు,యువకులు, మహిళలు నివాళులర్పించారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు, టాక్సీ వర్కర్స్ యూనియన్ సభ్యులు కలిసి స్థానిక టాక్సి స్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళుర్పించారు. ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ అశోక్ పాల్గొన్నారు. అనంతరం నీలిరంగు జెండాను ఆవిష్కరించారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కన్వీనర్ దాట్ల దేవదానంరాజు, కుంచే సత్యనారాయణ, పెదబాబు,వెంకట్, బాలాజీ,నాగబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం జై భీమ్ ఆధ్వర్యంలో యానాం పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ భారీ కాంస్య విగ్రహం వద్ద నివాళులర్పించారు. ర్యాలీని పోనుగుమట్ల విష్ణుమూర్తి, పెండెం సూర్య ప్రకాష్, గిడ్ల చంద్రావు,నామాడి అప్పారావు, త్రిరుకోటి నాగేశ్వరరావు ,కమిడి విజయ్ కుమార్, లంక బంగారం,పాము సత్యనారాయణలు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం గుర్రపు ప్రహ్లాదుడు, యాళ్ల వెంకట్, చెల్లి గోపి,మళ్ళవరపు దయ, దినేష్ తదితరుల ఆధ్వర్యంలో వందలాది మోటార్ సైకిళ్లపై ర్యాలీ నిర్వహించారు.


బైక్ ర్యాలీలో అంబేద్కర్ అభిమానులు

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

: ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన ప్రత్తిపాడు మండలం చింతలూరు, శంఖవరం మండలం జి కొత్తపల్లి గ్రామాలకు చెందిన నిరుపేదలు గదుల సూరిబాబు, కురం దాసు వెంకటరమణ కుటుంబాలను సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొంప శివకుమార్ యాదవ్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. సంఘం నాయకులు నైదాన రఘు, బర్ల లోవరాజు, సారిపల్లి రమేష్, కోన గంగాధర్, ఇసరపు సురేష్, నక్క బాబ్జి, బొట్ట సతీష్, పల్లా రామకృష్ణ ఉన్నారు.


జ్యోతిరావు పూలే మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించిన హౌసింగ్ చైర్మన్ దొరబాబు

మహాత్ముల విగ్రహాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - సామర్లకోటరూరల్

అంబేద్కర్ జయంతి సందర్భంగా సామర్లకోట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డి శ్రీ లలిత అధ్యక్షతన సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ, సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే విగ్రహాలను రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజ కవర్గ వైసీపీ ఇన్చార్జి దవులూరి దొరబాబు ఆవిష్కరించారు. అనంతరం సైకిల్ స్టాండ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, జడ్‌పిటిసి ఎలిసెట్టి అమృత నరేష్, రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు దవులూరి సుబ్బారావు, వైస్ ఎంపిపి ములసాశ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపిపి మేడిశెట్టి వీరభద్రం, వైసిపి మండల అధ్యక్షులు తాటికొండ అచ్చిరాజు (బాబ్జీ), ఎంఇఒ వై శివరామకష్ణయ్య పాల్గొన్నారు.


ఫ్లడ్ లైట్ వెలుగులే జరుగుతున్న వాలీబాల్ పోటీలు

వాలీబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక బ్రౌన్ పేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్కులో పట్టణస్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు సుబ్బారావు ప్రారంభించారు. కాగా రాత్రి ఫ్లడ్ లైట్ల కాంతిలో ఈ పోటీలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి. ఈ పోటీల్లో ఎంపైర్లుగా సీనియర్ న్యాయమ ఉపాధ్యాయులు ఏం డివి ప్రసాద్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్ సుధాకర్ సీనియర్ క్రీడాకారులు సిద్ధు పి.అశోక్ కె.లోవ రాజు, లక్ష్మీపతి తదితరులు వ్యవహరించారు. ఈ పోటీలకు సంబంధించి యువ జన సంఘ అధ్యక్షులు నాలుగో వార్డ్ కౌన్సిలర్ పిట్ట సత్యనారాయణ మాట్లా డుతూ పట్టణ పరిధిలో పది టీములు ఈ పోటీల్లో పాల్గొనేందుకు ముందుకు వచ్చినట్టు చెప్పారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ తృతీయ విజేతలకు ఆకర్షణీ యమైన బహుమతులను అందించడం ఉన్నట్టు చెప్పారు అలాగే డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం పట్టణ పరిధిలోని హైస్కూల్ విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు, మూడోరోజు పట్టణ పరిధిలోని మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం చివరరాజు ఉత్సవాల్లో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని జయంతోత్సవాలు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కౌన్సిలర్లు పాలిక కుసుమ చంటిబాబు, మర్రి శేషారావు, అంబేద్కర్ సంఘ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సచివాలయ భవనం పూర్తయ్యేనా..!

ప్రజాశక్తి- రౌతులపూడి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులు రౌతులపూడి మండలంలో నత్తనడకన సాగు తున్నాయి. నిర్మాణం పూర్తయిన భవనాలకు బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు కూడా కాంట్రాక్టర్లు నిలిపివేశారు. మండ లంలోని ఎల్ఆర్ పాలెం గ్రామ సచివాలయం భవన నిర్మాణ పనులు పునాది దశలోనే ఆగిపో వడమే దీనికి నిదర్శనం. భవనాలు అందుబాటులో లేకపోతే పాలన ఎలా ఉంటుందని ప్రభుత్వ తీరుపై ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి భవన నిర్మాణం పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకు రావాలని కోరుతున్నారు.


ఎల్ ఆర్ పాలెంలో పునాది దశలో మిగిలిపోయిన సచివాలయ భవనం నిర్మాణం

సిబిసిఎన్‌సి ఆస్తుల పరిరక్షణకు చలో విశాఖ

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నో ప్రజాహిత, సేవా కార్యక్రమాల కోసం నెలకొల్పిన సిబిసిఎన్‌సి ఆస్తులను పరిరక్షించేందుకు క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో చలో విశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిబిసిఎంసి ఆస్తుల పరిరక్షణ కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు కమిటీ కన్వీనర్ సంఘమిత్ర ఆర్ఎన్ జాన్ శుక్రవారం కాకినాడలోని ఎల్విన్ పేటలో ఉన్న ఓ చర్చిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సంఘమిత్ర మాట్లాడుతూ సిబిఎన్‌సికి చెందిన విశాఖలోని హిల్కస్ట్ బంగ్లాలో వాణిజ్య సముదాయాన్ని నిర్మిస్తున్నారని ఇది చాలా విచారకర సంఘటనగా అభివర్ణించారు. ఈ బంగ్లాకు త్యాగరాజు రత్నాకర్ హెగ్డే రిసీవర్‌గా ఉండేవారన్నారు. ఈ బంగ్లా ఆవరణలో విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ పలు నిర్మాణాలను చేస్తున్నారన్నారు. ఐదు ఎకరాల విశాఖ నడిబొడ్డులో ఉన్న ఈ హిల్క్రస్ట్ భవనంను అమ్మేందుకు ఎవరికీ ఎటువంటి హక్కులు లేవని కోర్టు స్టే ఇచ్చినట్లు వారు చెప్పారు. అయినా ఈ నెల ఒకటవ తేదీన విశాఖ ఎంపీ ఎంవివి భూమి పూజ చేసి నిర్మాణాలను ప్రారంభించారన్నారు. దీనిపై సీఎం జగన్ ను త్వరలో కలువనున్నామని ఈ ఆస్తుల్లో నిర్మాణాలు ఆపేలా చర్యలు తీసుకోవాలని జగన్ను కోరుతామని చెప్పారు. ఈ నెలాఖరులో చలో విశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనికి పెద్ద ఎత్తున క్రైస్తవ సంఘాల నాయకులు, ప్రతినిధులు హాజరుకావాలని సిబిసిఎన్సి అధ్యక్షుడు మాసా ఆగస్టీన్ తెలిపారు. కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు దీపక్ కుమార్, మీరా ఏసుదాస్, ప్రసన్నకుమార్, సామ్యూల్, ఏడీకే జాన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక సేవలు భేష్

వారోత్సవాలు ప్రారంభించిన కమిషనర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అగ్నిమాపక సిబ్బంది అందించే సేవలు అభినందనీయమని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ మహేష్‌కుమార్ రవిరాల పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. స్థానిక రామారావుపేటలోని జిల్లా అగ్నిమాపకశాఖాధికారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ఆస్తినష్టం, ప్రాణనష్టం జరగకుండా సిబ్బంది అందించే సేవలు ప్రశంసనీయమన్నారు. నగరపాలక సంస్థ తరపున అగ్నిపమాకశాఖకు ఎటువంటి తోడ్పాటు అవసరమైనా సహకరిస్తామని హామీ ఇచ్చారు. సందర్భంగా ప్రమాదాల నియంత్రణ కోసం వినియోగించే పరికరాలను కమిషనర్ పరిశీలించారు. వివిధ ఘటనల్లో మతి చెందిన అగ్నిమాపక సిబ్బందికి ఆయన ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అగ్నిమాపక అధికారి సురేంద్ర మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలను ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా నగరంలోని ముఖ్యప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు అగ్నిమాపక అధికారి ఏసుబాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.


అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభిస్తున్న మహేష్‌కుమార్

పెద్దాపురం ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని పెద్దాపురం ఫైర్ స్టేషన్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎం.శ్రీహరి జగన్నాథ్ అన్నారు.స్థానిక పాండవుల మెట్ట వద్ద ఉన్న అగ్నిమాపక కేంద్రం వద్ద శుక్రవారం ఆయన అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈనెల 15 వ తేదీ నుండి పరిశ్రమల్లో కార్మికులకు,విద్యాలయాల్లో విద్యార్థులకు, నివాస ప్రాంతాలలో మహిళలకు అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎల్ ఎఫ్ పి ఆర్ ఆర్ ప్రసాద్,కేవీవీఎస్ నారాయణ,ఎం ఆర్‌కె దొర, గీతా ప్రసాద్, నానాజీ, చిరంజీవి, రాజు, గణపతి, నాగేశ్వర్, అప్పన్న పాల్గొన్నారు.


పెద్దాపురంలో వారోత్సవాలు ప్రారంభిస్తున్న ఏడిఎఫ్ఓ శ్రీహరి జగన్నాథ్

మెర్నిపాడులో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మండపేట

మెర్నిపాడులోని పలు అభివృద్ధి పనులను సర్పంచ్ గారపాటి సౌజన్య అశోక్ తో కలిసి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జెడ్‌పిటిసి సభ్యుడు కురుపూడి భవాని, వైసిపి రాష్ట్ర నాయకులు దూలం వెంకన్నబాబు, ఎంపిపి ఉండమట్ల శ్రీనివాసు, ఎంపిటిసిసభ్యులు అడ్డాల శ్రీదేవి రాజు హాజరయ్యారు. ఎంఎల్‌సి తోట, సౌజన్య అశోక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరించినాడు ఆయనకు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. గ్రామ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పనుల కోసం గుమ్మల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చేదన్నారు. ఎంజిఎన్ఆర్‌జిఎస్ నిధులు రూ.25 లక్షలతో సచివాలయ, ఆర్‌బికె గొడౌన్ నిర్మాణంతోపాటు రూ.17 లక్షల జిజిఎంపి నిధులతో బిసి కాలనీలో సిసి డ్రెయిన్లు, రోడ్లు, అంబేద్కర్ కమ్యూనిటీ షెల్టర్ తదితర అభివద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో ఏడిద సీతానగరం సర్పంచ్ వరద చక్రవర్తి, ఎంపిటిసి సభ్యులు అడ్డాల శ్రీదేవి రాజు, ఉప సర్పంచ్ యనమదల వెంకటలక్ష్మి సత్యనారాయణ, వైసిపి రూరల్ కన్వీనర్ పిల్లా వీరబాబు, గ్రామ వైసిపి నాయకులు ముత్యాల పెద్దబ్బు పంపన బుల్లియ్య చల్లా మోహన్, వల్లూరి చిన్నబాబు, కొప్పిరెడ్డి ప్రసాద్, చీటికిన వీర్రాజు, మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు, కార్యదర్శి వర్మ, విఆర్ఒ తదితరులు ఉన్నారు.


అంబేద్కర్ షెల్టర్‌ప్రారంభిస్తున్నఎంఎల్‌సి తోట,సర్పంచ్ సౌజన్య

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి - ఆలమూరు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు విమర్శించారు. . ఆలమూరులో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమంలో ఆయన, టిడిపి అమలాపురం పార్లమెంటు నాయకులు గంటి హరీష్ మాథూర్ పాల్గొన్నారు. సత్యానందరావు మాట్లాడుతూ చంద్రబాబు అంటే అభివద్ధని జగన్ అంటే కూల్చివేతని అన్నారు. టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

Under instructions from my client SMT. CHINCHINADA JAGALAXMI alias ELURI JAGALAKSHMI, W/o. Chinchinada Nageswara Rao, aged 54 years, R/o. D.No. 11-1-11, Seshayametta, Rajahmundry I hereby publishing hereunder:

That before marriage my client's name is **ELURI JAGALAKSHMI** and after marriage her sur name is changed as **CHINCHINADA** instead of **ELURI** and hence she was also called as **CHINCHINADA JAGALAXMI** and **ELURI JAGALAKSHMI** and both the names are one and the same My aadhar number is 4163 1636 7655.

AMBATI MURALI KRISHNA
Advocate, Rajahmundry
Cell: 8247050556

చెక్కులు పడిపోయినవి

కాకినాడ జిల్లా, కిర్లంపూడి మండలం, బూరుగుపూడి గ్రామ కాపురస్తులు **పాటంశెట్టి విశ్వనాథం (తండ్రి) లక్ష్మణమూర్తి** కి చెందిన చెక్కులు పడిపోయినవి.

బూరుగుపూడి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నందు నెం. 71810100032370తో అకౌంటు కలదు. నా అకౌంటుకు బ్యాంకు చెక్ బుక్ ఇచ్చినారు. ప్రస్తుత చెక్ బుక్ సీరియల్ నెం. 998801 నుండి 998825 వరకూ కలదు. నేను చెక్ బుక్‌ను ఉపయోగించు కొనుచున్నను. చెక్ బుక్‌లో పై సీరియల్ నెంబరు 998801 నుండి 998810 సీరియల్ వరకూ 10 చెక్‌లు ఉపయోగించడం జరిగింది. ఈ సీరియల్లో 3 ఖాళీ చెక్కులు నా సంతకాలుతో ఉపయోగించుకొనే నిమిత్తము తీసుకుని ది.13-04-2023న జగ్గంపేట వెళ్ళి సబ్-రిజిస్ట్రారు ఆఫీసు వద్ద బైక్ రోడ్డు మీద పెట్టి జెరాక్స్ సెంటర్‌కి వెళ్ళి జెరాక్స్ తీసుకొని బయటకు వచ్చి చూడగా నా బైక్లో పెట్టిన 3 చెక్కులు, 3 ప్రాంసరీ నోట్లు, ఆధార్ కార్డులు మిస్ అయినవి. 3 చెక్‌లు సీరియల్ నెంబర్లు నోట్ చేసికుని యుండలేదు. ఎంత వెదికనూ దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించవలసిందిగా కోరుతున్నాను.

సెల్: 98480 27705

బహిరంగ ప్రకటన

మా క్లయింటు కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, జగ్గంపేట గ్రామ కాపురస్తులు అయిన **తమ్మన రఘుబాబు, తండ్రి: అప్పారావు** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

అల్లూరి సీతారామరాజు జిల్లా, గంగవరం మండలం, చీడిపాలెం గ్రామ కాపురస్తులు అయిన 1) వీరాబత్తుల శివరావు, తండ్రి: సుబ్బయ్య (లేటు), చీడిపాలెం, 2) వీరాబత్తుల గొంతయ్య, తండ్రి: సుబ్బయ్య (లేటు), చీడిపాలెం, వీరు ఇరువురికి చెందినటువంటి పూర్వార్జిత ఆస్తి గల గోకవరం మండలం, మల్లవరం గ్రామ రెవెన్యూ తాలూకా డాక్యుమెంటు నెం. 1315/1957కి సంబంధించిన సర్వే నెం. 343లో పూరా ఎకరం 4-39 సెంట్లలో ఉత్తరం వైపు గల ఎకరం 2-19.1/2 సెంట్లు భూమిని మా క్లయింటు కొనుగోలు చేసుకొనుటకు సిద్దముగా ఉన్నందున ఈ ఆస్తి పై ఎవరికైనా ఏవిధమైన తనఖాలు గాని, తాకట్టు గాని, అభ్యంతరములు గాని ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోగా వ్రాత పూర్వకముగా క్రింది అడ్రసుకు తెలియపరచవలసిందిగా కోరుచున్నాము.

బొర్రా వెంకట పద్మాసని
బొర్రా విజయలక్ష్మి, బొర్రా శ్రీనివాస్,
అడ్వకేట్స్, డో.నెం. 10-242/1, పద్మనాభ నగర్, జగ్గంపేట గ్రామం, మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 99480 87509, 96403 04616

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2714 of 2021

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law) &Authorized Officer,
...Plaintiff

And

Sri.R.Chittibabu,
...Defendant

To
Sri.R.Chittibabu, S/o. R.Subbarayudu, Aged 41 Years, Occ: Business, R/o.H.No.4-32-1241/199, Dharaninagar, Allwyn Colony, Hyderabad-500072. & H.No.3-95, Main Road, Bodasakurru, East Godavari, Allavaram-533215.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.2,81,521-68ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 28-04-2023.

In case of your failure to attend before the Court on 28-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 3515 of 2022

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Manager&Authorized Officer,
...Plaintiff

And

Sri.T.Suryanarayana Reddy,
...Defendant

To
Sri.T.Suryanarayana Reddy, S/o.Venkata Ramayya, Aged about 54 Years, Occ: Business, R/o.D.No.2-23-2/1, Sri Nagar, Beside Aditya Campus, Kakinada, A.P-533003.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.8,76,700-10ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 28-04-2023.

In case of your failure to attend before the Court on 28-04-2023 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju
& Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 89/2019
O.S. 216/2013 (SCJC)

DHR: శ్రీ దాపర్తి వెంకటరమణ, S/o. రామూర్తి, హిందూ, వయస్సు 36 సం॥లు, పురుషుడు, వ్యాపారం, డో.నెం. 1-145, శివాలయం వీధి, నల్లజర్ల, నల్లజర్ల మండలం, ప॥గో॥జిల్లా, TPG SCJC.

JDR: శ్రీ ధూళిపాళ దుర్గా ప్రసాదు, S/o. రామచంద్రమూర్తి, హిందూ, వయస్సు 52 సం॥లు, పురుషుడు, వ్యాపారం, Plot No. G-5, సాయిబాలాజీ రెసిడెన్సీ, కొవ్వూరు, ప॥గో॥జిల్లా, KSCJC.

యీ నెంబరు E.P. గ్రంథంలో వేలం నోటీసు కోర్టు ద్వారాను మరియు Regd. Post ద్వారాను అనేక పర్యాయములు పంపించినను అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన వేయడమైనది. యీ నెంబరులో JDR అయిన శ్రీ ధూళిపాళ దుర్గాప్రసాదు, S/o. రామచంద్రమూర్తి, కొవ్వూరు అనువారు ది. 26-4-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారు పిలిపించే టైముకు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపరుచుకొనవలెను. లేనియెడల Expartee చేసి పరోక్షమున తీర్మానించడమగును.

వాయిదా: 26-4-2023

NB: శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన వేయడమైనది.

ELURI GOPALA KRISHNA
Advocate, Kovvur
Cell: 9441564144

మహారాజశ్రీ రాజమండ్రి 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. No. 406/2021

Between:
రేముల లలితకుమారి -పిటీషనర్
AND
1) పిల్లి రాఘవ
2) కోలా వెంకటేశ్వరరావు
3) యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లి., రిప్రజెంటెడ్ డివిజనల్ మేనేజర్, రాజమండ్రి -రెస్పాండెంట్స్

To:
R-1: పిల్లి రాఘవ, S/o. నాగేశ్వరరావు డో.నెం. 64-4-23, 46వ వార్డు, ఆనంద్‌నగర్, రాజమండ్రి అర్బన్, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
R-2: కోలా వెంకటేశ్వరరావు, S/o. సూర్యనారాయణ, డో.నెం. 3-349, కాతేరు (V), రాజమండ్రి రూరల్, తూ॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో పిటిషనర్ తనకు జరిగిన యాక్సిడెంట్ గాయాలకు సంబంధించి ప్రతివాదుల నుండి నష్టపరిహారం ఇప్పించుమని కోరుతూ కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. పై నెంబరు దావాలో 1, 2 ప్రతివాదులైన మీకు దావా సమన్లు ముట్టి ఉండనందున సదరు దావా సమన్లు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయవలసిందిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినందున పై నెంబరు దావాలో 1, 2 ప్రతివాదులైన మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ **ది. 26-04-2023 ఉదయం 10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

రాజమండ్రి **జి.వి.రమణమూర్తి**
04-04-23 న్యాయవాది, రాజమండ్రి

మహారాజశ్రీ రాజమండ్రి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
O.S. No. 168/2022

Between:
1. శ్రీమతి అడబాల చక్రమ్మ
2. శ్రీమతి సమ్మితి వీరవెంకట సూర్యకుమారి
3. శ్రీమతి అడబాల వీరవెంకట వరలక్ష్మి
4. శ్రీమతి అడబాల వీరవెంకట రమణ
AND -వాదులు

To:
D-1: శ్రీమతి అడబాల సత్యనారాయణమ్మ @ సత్యవతి W/o. (లేటు) తమ్మారావు, C/o. అంగడి పాపారావు (ఇంటి యజమాని), 19వ డివిజన్, మహాలక్ష్మి నగర్, సత్యవేద కాలనీ, సంజయ్ నగర్, మేకల కమేలా, కాకినాడ అర్బన్, తూ॥గో॥జిల్లా.
D-2: అడబాల వీరబాబు, S/o. (లేటు) తమ్మారావు, -do-, -do-.
D-3: అడబాల మణి, S/o. (లేటు) తమ్మారావు, -do-, -do-.
D-4: అడబాల శివ, S/o. (లేటు) తమ్మారావు, -do-, -do-.
D-5: అడబాల సత్యవేద, S/o. (లేటు) లక్ష్మణ్, శానిటోరియం ఎదురుగా, కొంతమూరు (V), రాజమండ్రి రూరల్, తూ॥గో॥జిల్లా.
D-6: అడబాల లోవకుమారి, S/o. (లేటు) లక్ష్మణ్, -do-, -do-. -ప్రతివాదులు

వాదులు దావా షెడ్యూల్ దాఖలా ఆస్తిలో తమకు 1/3వ వంతు వాటా ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసి ఉన్నారు. పై నెంబరు దావాలో 1 నుండి 6 ప్రతివాదులైన మీకు దావా సమన్లు ముట్టి ఉండనందున సదరు దావా సమన్లు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయవలసిందిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినందున పై నెంబరు దావాలో 1 నుండి 6 ప్రతివాదులైన మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ **ది. 24-04-2023 ఉదయం 10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

రాజమండ్రి **జి.వి.రమణమూర్తి**
04-04-23 న్యాయవాది, రాజమండ్రి

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మరియు అదనపు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు : పెద్దాపురం
ఓ.ఎస్.నెం. 199/2022

బిట్వీన్:
చుండ్రు లక్ష్మీనారాయణ ...వాది
మరియు
కానూరి రామలింగేశ్వరరావు ...ప్రతివాది

టు: ప్రతివాది:
కానూరి రామలింగేశ్వరరావు, తండ్రి: వీరబద్రరావు, డో.నెం. 3-139, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో వాది ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం మీ మీద దాఖలు చేసిన దావాలో మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు దావా **ది.24-04-2023 సం॥రం తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను.** లేని ఎడల పై దావా తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గుణ్ణం రవికుమార్
అడ్వకేట్, మెయిన్‌రోడ్డు, సామర్లకోట.
15-04-2023. సెల్: 96768 04050